జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 23 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 5



## ఇంటర్ లో గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు

▪ ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాల వివరాలను వెల్లడించారు. ఇంటర్ ఫస్టియర్లో బాలికలు 808 మంది పరీక్షలు రాయగా 621 మంది ఉత్తీర్ణులవ్వగా 76.87 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖమ్మం రీజియన్లో టాపర్స్ సీఈవో బాలికలు భద్రాచలం దివ్య ఎంపీసీ 463, సీఈవో దమ్మపేట జయ అఖిల్ ఎంపీసీ 462, ఎస్వోఈ ఖమ్మం బాలురు జశ్వంత్ ఎంపీసీ 462, చరణ్ బైపీసీ 427, యశ్వంత్ బైపీసీ 427, యూఆర్ జేసీ బాలికలు సుదిమళ్ల శివజ్యోతిక సీఈసీ మార్కులు టి.వెన్నెల హెచ్ఐసీ

మిగతా 2 లో... ▸

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫేజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు
- కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి




# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి :** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా

మిగతా 2 లో... ▸

## ప్రజల సంక్షేమం లక్ష్యంగా రూపొందిన ప్రత్యేక రెవిన్యూ చట్టమే భూ భారతి - ఎమ్మెల్యే జారె



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి :** అన్నపరెడ్డి పల్లి మండల కేంద్రంలో మంగళవారం స్థానికంగా ఉన్న రైతు వేదిక వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రెవిన్యూ జిల్లా భూభారతి చట్టం అవగాహన సదస్సులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర

మిగతా 2 లో... ▸

## సంక్షేమంతో పాటు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

▪ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**గుండాల, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి :** అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం మరోవైపు అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాకా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గుండాల మండలం లింగగూడెం గ్రామ సభలో మంగళవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. అన్నివర్గాల ప్రజలకు విడతల వారీగా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని ఎవరు అధైర్య పడొద్దు అన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూనే అభివృద్ధిపై దృష్టి పెట్టామని అందులో భాగంగానే గుండాల మండలానికి కోటి 30 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు నిర్మించామన్నారు. ఎలాంటి అభివృద్ధి కావాలన్నా ప్రజలు పార్టీలకతీతంగా తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకొచ్చేలా ప్రయత్నిస్తానన్నారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి చెక్కులను


మిగతా 2 లో... ▸

# ఇంటర్ లో గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు

(మొదటి పేజీ తరువాయి...)

494 వచ్చాయని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బాలికలు 757 మంది పరీక్షలు రాయగా 645 మంది ఉత్తీర్ణులై 85.20శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఖమ్మం రీజియన్ టాపర్స్ సీఓఈ బాలురు కె.ఎస్ఈ సైట్ సంతోష్ఎంపీసీ 986, యూఆర్ జేసీ బాలికలు సుదిమళ్ల ప్రవీణ ఎంపీసీ 984, సీవోఈ బాలురు దమ్మపేట ఉదయ్ ఎంపీసీ 984, యూఆర్ జేసీ బాలికలు వైరా లేఖన బైపీసీ 984, సీవోఈ బాలురు కేఎస్ఓ సైట్ శివ బైపీసీ 974, యుఆర్ జేసీ బాలికలు అన్నపురెడ్డిపల్లి శ్రీనిధి సీఈసీ 979 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారని గురుకులం ఆర్సీవో నాగార్జునరావు తెలిపినట్లు పీవో పేర్కొన్నారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

పంపిణీ చేశారు. సభకు ముందుగా లింగగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులను ఇండ్లు కింద నుండి నాణ్యతతో నిర్మించుకోవాలని. విడతల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు విడతలవారిగా ఇస్తామని, మొదట విడతగా 3500 తన నియోజకవర్గానికి వచ్చాయని అన్నారు. అనంతరం చీమల గూడెం గ్రామంలో సన్న బియ్యం తో సారయ్య అనే రైతు ఇంట్లో భోజనం చేశారు. అనంతరం గుండాల నుండి శెట్టిపల్లి కొమరారం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఆర్టీసీ ట్రైలర్ లో ఎమ్మెల్యే పాయం ప్రయాణించి బస్సు నడిచే విధంగా ఆర్టీసీ అధికారులు చొరవ చూపాలని కోరారు. ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ ఇమ్మానుయేల్, మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ, ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి, హౌసింగ్ శాఖ ఏఈ, వివిధ శాఖల ఏఈలు, గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తయ్య, ముత్యమచారి, ఖదీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య





**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** ఇంటర్ బోర్డు మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి. వరుణ్ కుమార్ 990/1000, బైపిసి విభాగంలో బి. పావని 975/1000, యం. పూజిత 968/1000, యంపిహెచ్డబ్ల్యూ విభాగంలో జె. అక్షయ 975/1000, యంఎల్టి విభాగంలో టి. ప్రవళిక 871/1000, జూనియర్ యంపిసి విభాగంలో పి. బిందు 461/470, టి. తేజ శ్రీ 461/470, యంపిహెచ్డబ్ల్యూ విభాగంలో ఎన్. మధు శ్రీ 456/500, యంఎల్టి విభాగంలో వి. సౌమ్య 454/500, సిఈసి విభాగంలో టి. హాసిని 411/500 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పత్తి శ్రీనివాసరావు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక.....

(మొదటి పేజీ తరువాయి...)




నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి+3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో పి డి హౌసింగ్ శంకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం లక్ష్యంగా రూపొందిన ప్రత్యేక రెవిన్యూ చట్టమే భూ భారతి - ఎమ్మెల్యే జారె




(మొదటి పేజీ తరువాయి...)

అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశ పెట్టిందని కలెక్టర్ వివరిం చారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సం బంధిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ భూముల నిర్వహణ, భూముల రిజిస్ట్రేషన్, భూమి హక్కుల రక్షణ లో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిబద్దతగా ఆలోచించి ఈ చట్టానికి రూపకల్పన చేయటం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా భూములపై ఉన్న సందేహాలు, వివాదాలు నివృత్తి చేస్తూ భూ యజమానులకు న్యాయమైన హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించబోతుందని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా భూమి కలిగిన ప్రతి ఒక్కరికి భద్రత కలిగేలా ఈ చట్టాన్ని రూపొందించారన్నారు. భూభారతి రెవెన్యూ చట్టం ముఖ్య లక్ష్యాలను ఈ సందర్భంగా తెలియజేశారు.

– భూ రికార్డుల పారదర్శకతను మెరుగుపరచడం

– భూములపై జరుగుతున్న వివాదాలను తొలగించడం.

– భూములకు సంబంధించిన సమాచారాన్ని డిజిటలైజేషన్ ద్వారా అందుబాటులోకి తేవడం

– భూమి హక్కుల పరిరక్షణకు బలమైన చట్టబద్ధమైన ఆధారాన్ని కల్పించడం

ఇది ఒక పౌరునిగా మీ హక్కులు మీ చేతిలో పెట్టే చట్టం. అందుకే మనం అందరం ఈ చట్టాన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు జగదీశ్వర్ ప్రసాద్, ఎం పి డి ఓ మహాలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి అనూష, స్థానిక అధికారులు, రైతులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాజకీయ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం



- **వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజాని కి ఆస్తిగా కాకుండా ఆధ్యాత్మికంగా ఎంతో విలువైంది**
- **రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు**

**కొత్తగూడెం కలెక్టరేట్ , ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి :** ఆల్ ఇండియా ముస్లిం వర్చువల్ పాల్వంచ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మంగళ వారం పాల్వంచ పట్టణంలోని స్థానిక శాన్బాగ్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం మైనారిటీ సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు , మైనారిటీ సంఘ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి ఆస్తిగా మాత్రమే కాకుండా ఆధ్యాత్మికంగా సాంస్కృతి కంగా కూడా ఎంతో విలువైనవని అన్నారు . వాటి పరిరక్షణకు సమాజ మంతా కలిసి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయ నాయకులు సైతం ఈ బిల్లుపై తమ పార్టీల స్థాయిలో చర్చించి వ్యతిరేకత ప్రకటించేందుకు సమావేశం అంగీకారం చేస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ హక్కులను కాలరాయడమే కాకుండా వక్ఫ్ ఆస్తుల స్వాతంత్రాన్ని దెబ్బతీసే విధంగా ఉందని సమావేశంలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు. సమావేశం అనంతరం ముస్లిం వర్చువల్ లా బోర్డు పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ పట్టణంలో వివిధ నిరసన కార్యక్రమాలు చేపడతామని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు తీర్మానించారు. ఈ సమావేశంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు పాల్వంచ కన్వీనర్ ముర్తుజా అలీ ఖాన్, కో కన్వీనర్ మంజూరు అలీ ఖాన్, ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కార్యదర్శి ఖాజా మియా, కోశాధికారి గౌస్ ఉద్దీన్, సలహాదారులు అబ్దుల్ రషీద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డిసిసిబి చైర్మన్ కొత్తవల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు రాంబాబు, బండి నాగేశ్వరరావు, సిపిఎం నాయకురాలు సత్య, నిరంజన్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వనమా రాఘవేంద్రరావు, కిలారు నాగేశ్వరరావు, టీజేఎస్ నాయకులు దేవదానం, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ముస్లిం మైనార్టీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సాహితీ ప్రభంజనం






**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఇంటర్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో యామనగండ్ల సమన్విత 993/1000 మార్కులతో రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు, శివాని గుప్తా 992/1000 మార్కులతో 4వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో షేక్ సోహేలా 988/1000 మార్కులు, అయన పులప్పాడి 985/1000 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సీఈసీ విభాగంలో ఎస్డి ఆసియా 952/1000 మార్కులను సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సాదియా తన్వీర్ 465/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 4వ స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో బత్తిని కావ్య శ్రీ 461/470, పాసి గంగోత్రి 460/470 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో మహమ్మద్ షాహేస్తా 429/440మార్కులు సాధించి ఇల్లందు పట్టణ ప్రథమ స్థానంలో నిలిచింది. మాహిన్ జబీన్ 427/440, షేక్ సమ 425/440 అత్యుత్తమ మార్కులు సాధించారు. అదేవిధంగా సిఇసి విభాగంలో హర్షితా శర్మ 492/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ స్థానం, జిల్లా ప్రథమ స్థానం, గుగులోతు విఘ్నేష్ 491/500 మార్కులతో రాష్ట్రస్థాయి 4వ స్థానం, జిల్లా ద్వితీయ స్థానంతో విజయఢంకా మ్రోగించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల డైరెక్టర్ ఎంసి నాగిరెడ్డి మాట్లాడుతూ క్రమ శిక్షణ తో నేర్చుకునే ప్రతిదీ భవిష్యత్తులో సత్ఫలితాలను ఇస్తుందని సూచించారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# మహాలక్ష్మి'తో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి

- **సంక్షేమ బోర్డు చట్టంకు రవాణారంగ కార్మికులు ఉద్యమించాలి**
- **సమిష్టి పోరాటాలతో హక్కులను సాధించుకోవాలి**
- **ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా**
- **చాతకొండ నూతన అడ్డా ప్రారంభం-జెండాఆవిష్కరణ**




**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 'మహాలక్ష్మి'పథకంతో నష్టపోయిన ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట నివారణగా ప్రతి కార్మికుడికి నెలకు రూ.12వేలు పరిహారం అందించి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డులో ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన అడ్డా ఏర్పాటు చేశారు. అడ్డా ప్రారంభం సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్మికుల సమావేశంలో అయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న పోరాటాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజల సంక్షేమానికి అవసరమయ్యే చట్టాలు కాకుండా ఇబ్బందులకు గురిచేసే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డుకు ఉద్యమాల ఉధృతిని పెంచాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రప్రాధాన్యత ఇవ్వాలని, భీమా సౌకర్యం, పెన్షన్ పథకాలు అమలుచేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని యూనియన్ నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గెద్దాడి నగేష్, మాజీ కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, ఉపాధ్యక్షులు ఆరేల్లి కృష్ణ, నాయకులు గాబ్రియేల్, ఎస్డి పాషా, చాతకొండ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల హావా





**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** ఇంటర్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఇల్లందు గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థుల హావా కొనసాగింది. ద్వితీయ సంవత్సర యంపిసి విభాగంలో జి. ప్రవీణ 984/1000, జి. శైలజా 979/1000, బైపిసి విభాగంలో కె. నందిని 967/1000, జె. సంజన 965/1000, సిఈసి విభాగంలో డి. దివ్యాతిక 962/1000, పి. నవ్య శ్రీ 948/1000, ఎస్. అనుష్క 948/1000, హెచ్ఈసి విభాగంలో పి. రేఖ 943/1000, కె. శృతి 925/1000, ఇంటర్ ప్రథమ సంవత్సర యంపిసి విభాగంలో జె. హాసిని 452/470, వి. స్వప్న 442/470, బైపిసి వివాహంలో పి. బిందు లత 420/440, బి. ప్రనూష 417/440, హెచ్ఈసి విభాగంలో టి. వెన్నెల 494/500, ఈ. జోత్స్న 462/500, సిఈసి విభాగంలో బి. శివ జ్యోతిక 479/500, కావ్య 469/500 సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రత్నకుమారి తెలిపారు. అదేవిధంగా 900 మార్కులకు పైగా 12 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో త్రివేణి జూనియర్ కాలేజ్ విజయ కేతనం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో భద్రాచలం పట్టణం లోని త్రివేణి జూనియర్ కాలేజ్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఏం.పి.సి మెదటి సంవత్సరం లో పి ఐశ్వర్య 466/470 సాధించి రాష్ట్ర స్థాయి, డివిజన్ పరిధిలో ర్యాంకు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఏం.పి.సి లో సి. హెచ్.కౌశిక్ 989/1000 సాధించి రాష్ట్ర, డివిజన్ స్థాయి ర్యాంకు సాధించారు. మెదటి సంవత్సరంలో యం పి సి విభాగం లో పి ఐశ్వర్య 466/470, జి.నాగసాయి యశ్వంత్ 458/470, సి ఈ సి లో డి సిద్దూ 464/500 మార్కులతో, ద్వితీయ సంవత్సరంలో యం పి సి విభాగం లో సిహెచ్ కౌసిక్ 989/1000, పి అలేఖ్య 974/1000, బై పి సి విభాగం లో కే సంధ్య 892/1000 మార్కులు అత్యధికంగా విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారని, విద్యార్థులను కళాశాల చైర్మన్ కోడూరి.సత్య నారాయణ, కళాశాల డైరెక్టర్ కోడూరి. ప్రశాంతి, ప్రిన్సిపాల్ టి. శ్రీకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యపక బృందం పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో ప్రారంభం నాటికి సకల సదుపాయాలు ఉండేలా చూడాలి





- -ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడిచే ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు తిరిగి పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఉండేలా అన్నిసదుపాయాలు ఉండేలా చూడాలని హెచ్ఎం, వార్డెన్లకు ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో స్పెషలాఫీసర్లు, ఇంజనీరింగ్ అధికారులు, హెచ్ఎం, వార్డెన్లతో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పాఠశాలల్లో డార్మెటరీ, డైనింగ్ హాల్, అదనపు తరగతిగదులు, టాయిలెట్, బాత్రూం తదితర మౌలిక సదుపాయాలపై మైనర్, మేజర్ రిపేర్లు ఉంటే –నెలరోజుల్లో పూర్తిచేయాలని, పాఠశాలలు, వసతిగృహాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించి 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వేసవి సెలవుల అనంతరం తిరిగి వచ్చేసరికి విద్యార్థులకు పాఠశాలలు, వసతిగృహాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత హెచ్ఎం, వార్డెన్లపై ఉందన్నారు. కెరీర్ గైడెన్స్పై పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఆదివారం క్రీడలు నిర్వహించి విజ్ఞానం పెంచేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవోలు అశోక్ కుమార్ , చంద్రమోహన్, రాధమ్మ, డీఈ మధుకర్, ఏఈ రవి, జీసీడీవో అలివేలు, మంగతాయారు, హెచ్ఎంలు, వార్డెన్లు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ





**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు మంగళవారం జియం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం రామస్వామి మాట్లాడుతూ ఇల్లందు జియం ఆఫీసులోని ఎన్విరాన్మెంట్, ఏరియా హాస్పిటల్, జెకె 5 ఓసి లలో కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించిన అనంతరం నియామక ఉత్తర్వులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె ఓసీ పిఓ కృష్ణ మోహన్, ఏరియా హాస్పిటల్ డా. కశ్యప్, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి జి. సుధాకర్, కె. సాయి స్వరూప్, క్లర్క్స్ ఉపేందర్, శ్రీనివాస్, అపర్ణ పాల్గొన్నారు.

## దేవస్థాన పాలకమండలి ప్రమాణా స్వీకారోత్సవం





**పాల్వంచ(రూరల్ ), ఏప్రిల్ 22,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించగా, నేడు నూతన పాలక మండలి సభ్యులుగా భూక్యా గిరిప్రసాద్, కోరం స్వర్ణలత, బాలినేని నాగేశ్వరరావు, పెండ్లి రామయ్య, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చీకటి కార్తీక్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు, శ్రీనివాసరావు, అడుసుమిల్లి, సాయిబాబా ధర్మకర్తలుగా, ఎక్ఆఫిషియో మెంబర్ మార్తి రవికుమార్ శర్మ (అర్చక) మొత్తం 13 మందితో ఈ వెంకటేశ్వర్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాచలం డివిజన్ పరిశీలకులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభ్యులందరు చైర్మన్ ఎన్నిక నిమిత్తం సమావేశమవగా సభ్యులలో ఒకరు చీకటి కార్తీక్ చైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు పేరును ప్రతిపాదించగా మిగిలిన సభ్యులందరూ ఏకగ్రీవముగా ఆమోదించినారు. చైర్మన్ ఎన్నిక నందు ఎటువంటి అభ్యంతరము, వ్యతిరేకత లేనందున బాలినేని నాగేశ్వరరావు చైర్మన్ గా ప్రకటించటమైనది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, పాల్వంచ సర్కిల్ ఇన్ స్పెక్టర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాట దినం 'మేడే'ను ఘనంగా జరపాలి



- చిరు వ్యాపారులకు సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుంది
- వ్యాపార సముదాయాల్లో సౌకర్యాలు కల్పించాలి
- చిరు వ్యాపారుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా

**కొత్తగూడెం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** ప్రపంచ కార్మికుల పర్వదినం మేడేను చిరువ్యాపారులు ఘనంగా నిర్వహించాలని సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కూరగాయల మార్కెట్ సెంటర్లో మంగళవారం జరిగిన కూరగాయలు, పండ్ల వ్యాపారాలు, పూల వ్యాపారాలు, ఇతర చిరు వ్యాపారుల సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ చిరు వ్యాపారులకు నాటి నుంచి నేటి వరకు సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉందని, పేద వ్యాపారుల సంక్షేమం, వ్యాపార సముదాయాలకు కావాల్సిన సౌకర్యాలు, సౌకర్యాలకోసం సిపిఐ, ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించుకున్నామని, మరింత అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. వ్యాపారులు సమిష్టిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో వ్యాపారుల సంఘం నాయకులు టి. లక్ష్మీనారాయణ, అంజాద్, రహమాన్, ముక్రం, బర్కత్, అక్బర్, సత్యనారాయణ, శ్రీను, రాము, నాయుడు, లక్ష్మీనారాయణ తదిరులు పాల్గొన్నారు.

## గేట్ ఎంట్రన్స్ లో సీటు సాధించిన విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేత



**భద్రాచలం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** భద్రాచలం టీటీడబ్ల్యుఆర్ఎస్ జూనియర్ కళాశాలలో 5 నుంచి ఇంటర్ వరకు చదివి బీటెక్ గేట్ ఎంట్రన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది 8300 ర్యాంకుతో బీటెక్లో సీటు దక్కించుకున్న అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన విద్యార్థిని వాసం గాయత్రికి ఐటీడీఏ పీవో రాహుల్ తన చాంబర్లో మంగళవారం రూ.54,500 విలువైన ల్యాప్టాప్ అందజేశారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా తోటి స్నేహితులను మంచివారితో స్నేహం చేసి చదువు పట్ల మక్కువ చూపించి అనుకున్నది సాధించేలా జీవితాన్ని సార్థకత చేసుకోవాలన్నారు. గోకరాజు రంగరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న గాయత్రి ఇంజనీరింగ్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. పై చదువుల నిమిత్తం ఐటీడీఏ ద్వారా ఆర్థికసాయం అందేలా కృషిచేస్తామని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, విద్యార్థిని తల్లి లలిత పాల్గొన్నారు.

## యువసేన చిల్డ్రన్ హోమ్ అండ్ స్పెషల్ నీడ్స్ స్కూల్ అనాథాశ్రమానికి వితరణ



**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** కొత్తగూడెంలో మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ కోర్స్ నందు పనిచేస్తున్న సింగరేణి సిబ్బంది, ట్రైనింగ్ కోర్స్ కొరకు వచ్చిన అభ్యర్థులు అందరూ వారి నెలసరి జీతం నుండి కొంత అమౌంట్ ను జమ చేశారు. జమచేసిన పదివేల రూపాయలను యువసేన అసోసియేటీస్ యువసేన చిల్డ్రన్ హోమ్ అండ్ స్పెషల్ నీడ్స్ స్కూల్ (పిల్లల) అనాథాశ్రమము, పాల్వంచ కు మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం చేతుల మీదుగా అందించారు. ఈ వితరణ కొరకు సమకూర్చున పదివేల రూపాయలను యువసేన అనాథశ్రమం సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వితరణ చేసిన ఎంవిటిసి సిబ్బందికి, అధికారులకు అలాగే ట్రైనింగ్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలా వితరణ ద్వారా ఆర్థిక ఇబ్బందితో ఉన్న వారికి సహాయం చేయాలని ఆలోచన చాలా గొప్పదని, ఇది చాలా హర్షించదగిన విషయము అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జి ఎం జి.వి. కోటి రెడ్డి, ఎం .వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, ఎం .వి.టి.సి అధికారి కలువల చంద్రశేఖర్ యువసేన అనాథాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నుండి 16 వేలకు పెంపు

- కనీస అర్హత 2 వేల ర్యాంకు నుండి 8 వేల ర్యాంకు వరకు అవకాశం
- ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం



**సింగరేణి భవన్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని 10 వేల నుండి 16 వేల రూపాయలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కనీస ర్యాంక్ 2000 లోపు నుండి 8000 లోపు వరకు పెంచినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసింది. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టారు. 2000లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే దీనిని వర్తింపజేశారు. అన్ని ఏరియాల నుండి అర్హులు ఉండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంతవరకు ఏడాదికి 6000 రూపాయలు చొప్పున స్కాలర్ షిప్ ను కంపెనీ ప్రతి ఏడాది అందిస్తూ వచ్చింది. స్కారల్ షిప్ మొత్తాన్ని పెంచాలని వచ్చిన విజ్ఞప్తి మేరకు 2010లో దీనిని 10 వేల రూపాయలకు పెంచారు. కాగా ఇటీవల గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో స్కాలర్షిప్ గా చెల్లించే మొత్తాన్ని రూ.10 నుండి రూ.16 వేలకు పెంచాలని, స్కాలర్షిప్ వర్తింపును కూడా 2000 ర్యాంకు లోపు నుండి 8000 ర్యాంకు లోపు వరకు పెంచాలని గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. దీనికి సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. ఆయన ఆదేశం మేరకు సవరించిన స్కాలర్ షిప్ నకు సంబంధించిన సర్క్యులర్ ను డైరెక్టర్ పా జారీ చేశారు. ఈ ఉత్తర్వులు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వర్తిస్తుందని, ఈ మేరకు అన్ని ఏరియాల నుండి జూన్ 15 లోపు దరఖాస్తులు పంపించాలని డైరెక్టర్ పా వెల్లడించారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి 16,000 చొప్పున స్కాలర్ షిప్ గా సంస్థ చెల్లిస్తుందని, అలాగే జేఈఈ మెయిన్స్ (ఎన్.ఐ.టి), ఎయిమ్స్, బిట్ సాట్ (బిట్స్-పిలాని) లో ప్రవేశం పొందిన వారికి అత్యుత్తమ ర్యాంకు ఆధారంగా స్కాలర్ షిప్ ను వర్తింపజేయనున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుంది.

## ఇంటర్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థులు ప్రభంజనం



**బూర్గంపాడు,ఏప్రిల్22, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఇంటర్ ఫలితాలలో సారపాకలోని బ్రిలియంట్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించినట్లు ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 461 మార్కులను ఎన్ వెంకట సాయి గణేష్ సాధించాడని, సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో సిహెచ్ దుర్గ భవాని సెకండియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించగా, 72 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను డాక్టర్ బిఎన్ఆర్ అభినందించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాద్రి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

- డాక్టర్ లోకేష్, షేక్ అజీమ్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 22,ప్రజాజ్యోతి :** క్రికెట్లో అద్భుత ప్రతిభను చూపిస్తున్న భద్రాచలం క్రీడాకారులు జాతీయస్థాయిలో ఆడి భద్రాచలానికి గుర్తింపు తీసుకురావాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ లోకేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజీమ్ లు కోరారు. మంగళవారం బిసిఎం బెస్ట్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ లోకేష్, షేక్ అజీమ్ లు మాట్లాడుతూ బెస్ట్ క్రికెట్ అకాడమీ లో చిన్నారుల నుండి యువకుల వరకు అద్భుతమైన తర్ఫీదు ఇస్తున్నారని కొనియాడారు. అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు అండర్ 14 అండర్ 18 విభాగాలలో రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో అద్భుతమైన క్రీడాకారులు ఉన్నారని వారికి కావలసిన సహకారం అందిస్తే దేశంలోనే భద్రాచలం పేరు వినపడేలా రాణిస్తారని అన్నారు. ఈ మైదానంలోనే క్రికెట్ వాన వాలు నేర్చుకున్న త్రిష జాతీయస్థాయిలో ప్రతిభను చూపించి భద్రాచలం కీర్తి ప్రతిష్టలను ప్రపంచం మొత్తం వినబడేలా చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో బెస్ట్ క్రికెట్ అకాడమీ నుండి కూడా క్రీడాకారులు దేశవాళీ క్రికెట్లో అర్హత పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోచ్ తేజ తో పాటు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అక్షర శ్రీ జూనియర్ కాలేజ్ ప్రభంజనం





**ఆళ్ళపల్లి, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో మైలారపు లహరి 415/500, ద్వితీయ స్థానం కొమరం అమూల్య, మోకాళ్ళ వైష్ణవి 409/500 ,ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రథమస్థానం వాంకుడోత్ విజయ కుమారి,887/1000, ద్వితీయ స్థానం బయ్య వినోద 832/1000 మార్కులతో మండల స్థాయి అత్యధిక ఉత్తీర్ణత శాతంగా ర్యాంకులను కైవసం చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డైరెక్టర్ కీసరి రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతా రాములుకు అర్చకులు నిత ్యక ల్యాణ ం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## సత్తా చాటిన సర్కారీ విద్యార్థులు








**బూర్గంపహాడ్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు.తమకు తామే సాటి అని మరోసారి నిరూపించారు. కళాశాలలో ప్రథమ సంవత్సరానికి సంబంధించిన 68 మంది,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 118 మంది హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసిలో దుర్గ సంజన 922/1000, హెచ్ఈసి లో పి. హేమలత 622/1000, మేఘన 835/1000, ఎంపిసి లో ఎడారి అగస్టీన్ 849 /1000, ఒకేషనల్ ఎంఎల్ టి లో అనురాధ 868/1000, సిటి లో 802/1000 మార్కులు సాధించారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరం హెచ్ఈసి లో అనుశ్రీ 274/500, సీఈసీలో రఘు 280/500, ఒకేషనల్ ఎంఎల్ టి లో జ్యోతిర్మయి 447/500, సిటీ లో శ్రీ లక్ష్మి 424/500, ఎంపీసీలో తేజ 410/470 మార్కులతో జిల్లా స్థాయిలోనే ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చీన్యా అభినందించారు. కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## సత్తా చాటారు..

- ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో వికే డివిఎస్ కళాశాల విద్యార్థుల హవా

**అశ్వారావుపేట, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు రాష్ట్ర స్థాయి ర్యాంకులు అందుకొని పలువురి ప్రశంసలు పొందుతున్నారు. పట్టణంలోని వీకేడివిఎస్ రాజు జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఎంపీసీలో లక్కదాసు సంధ్య 1000 మార్కులకు గాను 993, శీమకూర్తి అన్విత 992, వర అంజలి 990, దండి లావణ్య 990 మార్కులుసాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. బైపీసీలో పమిడి వర్షిణి 993, లొల్ల సుమశ్రీ 989, సిఇసిలో మోర్తా జాహ్నవి 908 మార్కులతో మంచి ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి లో తోట గీతాంజలి 470 మార్కులకు గాను 466, బైపిసిలో మట్టే శుభశ్రీకి 440గాను 436, సీఈసిలో 500మార్కులకు గాను 477 సాధించారు.మంచి మార్కులు సాధించి తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ వెలుగోటి శేషుబాబు వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

